యశస్వి ఓటు వ్యవహారంలో జోక్యం చేసుకోలేం: హైకోర్టు

హైదరాబాద్, నవంబర్ 15, నమస్తే తెలంగాణ పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిని మామిడాల యశస్విని పేరును అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గంలోని ఓటర్ల జాబితా నుంచి తొలగించకపోవడాన్ని సవాల్ చేసిన వ్యాజ్యంలో ఉత్తర్వుల జారీకి హైకోర్టు నిరాకరించింది. నాగర్ కర్నూలుకు చెందిన కె.దేవ దాఖలు చేసిన పిటిషన్ లో జోక్యం చేసుకోలేమని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరథే, జస్టిస్ ఎన్వీ శ్రవణ్ కుమార్ లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. పిటిషన్ ను డిస్మిస్ చేసింది. అసెంబ్లీ ఎన్నికల్లో యశస్విని గెలుపొంది నట్లయితే నామినేషన్ ఆమోదించడం చట్ట విరుద్ధంగా జరిగిందని ఎలక్షన్ పిటిషన్ దాఖలు చేసుకోవచ్చునని స్పష్టం చేసింది. ఇప్పటికే ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనందున ఈ వివాదంలో జోక్యం చేసుకోబోమని వెల్లడించింది. గత 5 ఏళ్లల్లో సుమారు 6 నెలలు మాత్రమే ఇండియాలో యశస్విని ఉంటారని, ఆమె ఓటు అచ్చంపేట నియోజకవర్గం నుంచి తొలగించలేదంటూ పిటిషనర్ న్యాయవాది వాదన.

అరచేతిని అడ్డుపెట్టి రైతుబంధు ఆపివేత

- కాంగ్రెస్ లేఖ.. ప్రభుత్వం జవాబిచ్చినా రాని ఈసీ అనుమతి
- ఆర్టీసీ ఉద్యోగుల అపాయింట్‌డేట్, డీఏల విడుదలకూ బ్రేక్
- మరోవైపు పీఎం కిసాన్ సమ్మాన్, డీఏ విడుదల చేసిన కేంద్రం

హైదరాబాద్, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ): రైతులకు 3 గంటల విద్యుత్తు చాలంటూ రైతు విరోధి అనిపించుకున్న కాంగ్రెస్ నిర్వాకంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతుబంధు వద్దంటూ, రుణమాఫీ చేయొద్దంటూ ఆ పార్టీ ఎన్నికల సంఘానికి రాసిన లేఖ వల్ల రైతాంగం కష్టాలు పడుతున్నది. కాంగ్రెస్ లేఖను పరిగణనలోకి తీసుకొన్న ఈసీ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. ఆ లేఖలోని ప్రశ్నలకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన సమాధానాలిచ్చింది. ఇప్పటికే 11 సార్లు రైతుబంధు ఇచ్చామని, ఇది కొనసాగుతున్న పథకమని స్పష్టతనిచ్చింది. అయినా ఈసీ నుంచి సానుకూల ఆదేశాలు అందలేదు. మరోవైపు కేంద్రం పీఎం కిసాన్ సమ్మాన్ విడుదలపై ఏ కాంగ్రెస్ నాయకుడు కూడా ఈసీకి ఫిర్యాదు చేయకపోవటం గమనార్హం. తాజాగా రైతులు యాసంగి పంట కోసం సిద్ధమయ్యారు. ఏటా ఇస్తున్నట్టుగానే నవంబర్‌లో రైతు బంధు ఇవ్వాల్సి ఉంటుంది. రైతులు ప్రభుత్వమిచ్చే పెట్టుబడి సాయం కోసం వేచిచూస్తున్నారు. ఆ డబ్బులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు, ట్రాక్టర్ కిరాయిలకు పనికొస్తుందని ఆశతో ఉన్నారు. కానీ, ఓట్ల వేటలో మునిగిన కాంగ్రెస్ రైతుల ప్రయోజనాలకు అడ్డుపడింది. రైతు రుణమాఫీ అంశం కూడా ఎన్నికల సంఘం వద్ద పెండింగ్‌లోనే ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ పథకాన్ని ఎప్పుడో ప్రకటించిందని, దీనికి సంబంధించి సీక్వెల్‌గా మాఫీ మొత్తాలను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నదని, చివరి వాయిదా మిగిలి ఉన్నదని, అనుమతి ఇస్తే వాటిని కూడా రైతు ఖాతాల్లో జమ చేస్తామని వ్యవసాయ అధికారులు లేఖ రాశారు. రుణమాఫీ లబ్ధిదారులు కొత్తగా ఎవరూ లేరని, 2020 నాటికే ఉన్న వారికే రుణమాఫీ వర్తిస్తుందని, అన్ని వివరాలతో ఈసీకి తెలియజేసింది. కాంగ్రెస్ రాసిన లేఖలతోనే తాము లబ్ధి పొందటం లేదని రైతులు ఆ పార్టీపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇంకా చాలానే..

రాష్ట్రంలోని అనేక అంశాలపై ఈసీ నుంచి పూర్తిస్థాయిలో అనుమతి రాలేదు. ఆర్టీసీ ఉద్యోగుల అపాయింటెడ్ డేట్, ఉద్యోగులకు డీఏ విడుదల అంశాలు ఈసీ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నాయి. రాష్ట్రంలోని ఉద్యోగులు, టీచర్లు, పెన్షనర్లకు పెండింగ్ డీఏ (కరువుభత్యం) విడుదలకు ఈసీ అనుమతి కోరుతూ అక్టోబర్ 20న రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. టీఎన్జీవో కేంద్రం సంఘం నేతలు సైతం సీఈవోను కలిసి డీఏ విడుదలకు అనుమతివ్వాలని కోరారు. పెండింగ్ డీఏ కావడంతో ఇబ్బందులేం ఉండవని, కొత్తది కాదని వివరణ ఇచ్చారు. ఆర్థిక శాఖ కూడా వివరణ ఇచ్చింది. అయినా దీనికి అనుమతి రాలేదు. ఇక ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసిన సంగతి తెలిసిందే. ఇందుకు గవర్నర్ ఆమోదం లభించగా, గెజిట్ కూడా జారీ అయ్యింది. అయితే వీరికి చట్టబద్ధంగా అపాయింటెడ్ తేదీని ఖరారుచేయాల్సి ఉన్నది. అంతేకాకుండా పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ పేరుతో టీఎస్ఆర్టీసీలో కొత్తగా హెచ్‌వోడీని సృష్టించాల్సి ఉన్నది. దీనికీ ఈసీ రాలేదు. అయితే, ఒకవైపు రాష్ట్రంలో రుణమాఫీ, రైతుబంధుకు అనుమతి రాకపోగా, కేంద్రం పీఎం కిసాన్ సమ్మాన్ నిధిని విడుదల చేయటం, గతంలో పెండింగ్ డీఏలను సైతం కేంద్రం విడుదల చేయటం గమనార్హం. కేంద్రం ఇచ్చే పథకాల విషయంలో ఒక్క కాంగ్రెస్ నాయకుడు నోరు మెదపలేదు. ఈసీకి ఫిర్యాదు చేయలేదు.

గన్‌తో కాల్చుకుని.. ఆర్మీ హవల్దార్ ఆత్మహత్య

మెహిదీపట్నం, నవంబర్ 15: గన్‌తో కాల్చుకుని ఆర్మీ హవల్దార్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన లంగర్‌హౌస్ పోలీసు స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. పంజాబ్‌కు చెందిన రాజేందర్ సింగ్ (43) ఆర్మీలో హవల్దార్‌గా పనిచేస్తున్నాడు. 15 రోజుల కిందట టోలిచౌకి ఎండీ లైన్స్‌లో ఉన్న గన్నర్స్ యూనిట్‌కు బదిలీపై వచ్చాడు. బుధవారం తెల్లవారు జామున డ్యూటీలో ఉన్న అతడు తన వద్దనున్న గన్‌తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న లంగర్‌హౌస్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియలేదని,దర్యాప్తు చేస్తున్నామని ఇన్‌స్పెక్టర్ నిరంజన్ రావు తెలిపారు.

వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ : ఓయూ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్టు ప్రొఫెసర్ రాములు తెలిపారు. ఎంఈడీ (స్పెషల్ ఎడ్యుకేషన్) నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్, పీజీడీసీపీ మొదటి సెమిస్టర్ పరీక్షలతో పాటు బీసీపీ రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు.

రేవంత్ మొత్తుకున్నా చెయ్యెత్తని జనం!

- కాంగ్రెస్ సభలకు ప్రజాస్పందన కరువు
- అసహనంలో పీసీసీ అధ్యక్షుడు
- ఎవరూ చెయ్యెత్తడం లేదని పదేపదే నిట్టూర్పు
- నిన్న స్టేషన్‌ఘన్‌పూర్.. నేడు బోథ్‌లోనూ అదే అనుభవం

జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్‌లో మంగళవారం జరిగిన సభలో రేవంత్‌రెడ్డి మాటలను వినిపించుకోకుండా జనం వెళ్లిపోవడంతో ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

హైదరాబాద్, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ): 'మీరేం చేయాలని నేను అడుగుతున్న. ఏం జేయాలె సోదరులారా? ఏం జేయాలె? ఏం జేయాలె? ఏం జేయాలె? ఏం జేయాలె? ఏం జేయాలె? ఏం జేయాలె? ఏం జేయాలె? ఎవ్వరు చేయెత్తతలేరేందిరా నాయనా?'.. బుధవారం ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి ఎదురైన చేదు అనుభవం ఇది. పదేపదే బతిమాలినా జనం స్పందించకపోవడంతో ఆయన నిశ్చేష్టుడయ్యారు. 'ఏం జేయాలె?' అని ఆరుసార్లు అడిగినా ప్రజల నుంచి స్పందన కరువైంది. బుధవారం బోథ్ నియోజకవర్గం.. మంగళవారం స్టేషన్‌ఘన్‌పూర్, వరంగల్ తూర్పు నియోజకవర్గాల్లో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి సభల్లో రేవంత్‌రెడ్డికి ఇలాంటి అనుభవాలే ఎదురయ్యాయి. గొంతు చించుకుంటున్నా జనం వినకపోవడం సరికదా, వారి నుంచి కనీస ప్రతిస్పందన లేకపోవడంతో అభ్యర్థులపై అసహనం ప్రదర్శిస్తున్నారు. మంగళవారం జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకర్గంలో జరిగిన సభలో రేవంత్‌రెడ్డే స్వయం గా బతిమాలినా ఫలితం లేకుండా పోయింది. ఆయన ఎంత మొత్తుకున్నా జనం వినిపించుకోకుండా కుర్చీల నుంచి లేచి వెళ్లిపోయారు.

ఇటు కిటకిట.. అటు కటకట

సభలైనా సమరమైనా బీఆర్ఎస్ తరువాతేనని ప్రస్తుత ఎన్నికల బహిరంగ సభలు స్పష్టం చేస్తున్నాయి. బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభలు ఇసుకేస్తే రాలనంత జనంతో నిండిపోతున్నాయి. '24 గంటల కరెంట్ ఉండాలా? వద్దా?' అన్న కేసీఆర్ ప్రశ్న ముగియకుండానే జనం 'ఉండాలె...ఉండాలె' అంటూ సభా ప్రాంగణం దద్దరిల్లిపోయేలా స్పందిస్తున్నారు. ప్రత్యర్థులపై కేసీఆర్ తనదైన శైలిలో విసురుతున్న వ్యంగ్యాస్త్రాలకు విరగబడి నవ్వుతున్నారు. జై తెలంగాణ.. జై కేసీఆర్ అంటూ నినాదాలతో మార్మోగిస్తున్నారు. అదే కాంగ్రెస్ సభలు జనం లేక తేలిపోతున్నాయి. బల్మీటికి జనం వచ్చినా రేవంత్ ఎంత మొత్తుకున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. 'చప్పట్లు కొట్టండి' అని అడిగిమరీ చప్పట్లు కొట్టించుకోవాలని చూసినా నిరాశే ఎదురువుతున్నది.

ప్రశాంత్‌ను కస్టడీకివ్వండి

నాంపల్లి కోర్టులు, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ) : టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీ కేసులో 16వ నిందితుడు సాన ప్రశాంత్‌రెడ్డి అలియాస్ ప్రశాంత్‌ను సిట్ కస్టడీకి అప్పగించాలని కోరుతూ అధికారులు జిల్లా కోర్టును ఆశ్రయించారు. నిందితుడి తరపు న సిట్ దాఖలు చేసిన కస్టడీ పిటిషన్‌ను 12వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ జి.ఈశ్వరయ్య తిరస్కరించారు. దీంతో తమ కస్టడీకి ఇవ్వాలని కోరుతూ సిట్ అధికారులు జిల్లా కోర్టులో పిటిషన్‌ను దాఖ లు చేశారు. మరోవైపు నిందితుడి తరపున న్యాయవాది బెయిల్ పిటిషన్ దా ఖలు చేశారు. తీర్పు వాయిదా పడింది.

రెండో బీఫాం తీసుకోవాలని ఈసీకి ఆదేశాలివ్వలేం

పిటిషన్ ను డిస్మిస్ చేసిన హైకోర్టు

హైదరాబాద్, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ): కామారెడ్డిలో నామినేషన్ దాఖలు సమయంలో సమర్పించిన పార్టీ బీఫాం పోగొట్టిన కారణంగా మరొకటి ఇస్తే దానిని స్వీకరించేందుకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నిరాకరించారంటూ హైకోర్టులో అత్యవసర లంచ్ మోషన్ పిటిషన్ దాఖలైంది. ఆబాద్ పార్టీకి చెందిన హసనేక్ వినతిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాదే. జస్టిస్ ఎన్‌వీ శ్రవణ్ కుమార్‌తో కూడిన ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. ఈ నెల 10న నామినేషన్ వేయడానికి వెళ్లినప్పుడు పీసీసీ చీఫ్ కూడా రావడంతో తర్వాత రావాలని అధికారులు చెప్పారని పిటిషనర్ తెలిపారు. సాయంత్రం చెక్ లిస్ట్ పరిశీలిస్తే అందులో బీఫాం లేదని, తర్వాత ఇస్తామని చెప్తే అంగీకరించిన అధికారులు తర్వాత తిరస్కరించారని చెప్పారు. ఇరుపక్షాల వాదనల తర్వాత హైకోర్టు, రిటర్నింగ్ అధికారి ఇచ్చిన చెక్ లిస్ట్ పై అభ్యర్థి సంతకం చేశారంటే అందులో బీఫారం లేదని అభ్యర్థి అంగీకరించినట్లేనని తేల్చిచెప్పింది. కాబట్టి మరో బీఫాం తీసుకోవాలని ఈసీకి ఉత్తర్వులు ఇవ్వలేమంటూ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.

ప్రేమికుల ఆత్మహత్య

మంగపేట, నవంబర్ 15: పెండ్లికి పెద్దలు అంగీకరించపోవడంతో ములుగు జిల్లా ఏటూరునాగారానికి చెందిన బెజ్జంకి రాజేశ్ (24), మంగపేట మండలం కమలాపురానికి చెందిన మాదరి శిరీష (20) ఆత్మహత్య చేసుకున్నారు. మంగళవారం సాయంత్రం మంగపేట మండలం మల్లూరు హేమాచల క్షేత్ర సమీపంలోకి వెళ్లి గడ్డి మందు తాగారు. వరంగల్ ఎంజీఎంలో చికిత్స పొందుతూ మృతి చెందారు.

కాలుష్యంతో ఊపిరితిత్తులకు ముప్పు

నిమ్స్ పల్మనాలజి విభాగాధిపతి డాక్టర్ పరంజ్యోతి

హైదరాబాద్ సిటీబ్యూరో, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ)/ఖైరతాబాద్: వాతావరణంలో రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్యంతో ఊపిరితిత్తులకు ముప్పు పొంచి ఉందని, ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని నిమ్స్ పల్మనాలజి విభాగాధిపతి డాక్టర్ పరంజ్యోతి అన్నారు. అంతర్జాతీయ క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్(సీఓపీడీ)దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నిమ్స్‌లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గాలిలో కాలుష్యం, దుమ్ము, ధూళి వంటి వాతావరణ కాలుష్యం కారణంగా రోజురోజుకు ఊపిరితిత్తుల సంబంధిత బాధితుల సంఖ్య పెరుగుతోందన్నారు. గతంలో పరిశీలిస్తే వృద్ధాప్యంలోనే ఎక్కువగా ఊపిరితిత్తుల సమస్యలు కనిపించేవని, కాని ప్రస్తుతం మాత్రం 35నుంచి 40ఏండ్లు వయస్సు వారిలోనే ఈ సమస్యలు అధికంగా కనిపిస్తున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఊపిరితిత్తుల సమస్య ఉన్న ప్రతి 100 మందిని పరీక్షిస్తే 30శాతం మందిలో తీవ్రత ఎక్కువగా కనిపిస్తున్నదన్నారు. ఊపిరితిత్తుల సమస్యల నుంచి తప్పించుకునేందుకు ప్రజలు వాతావరణ కాలుష్యానికి దూరంగా ఉండడమే కాకుండా స్వచ్ఛమైన గాలిని తీసుకునేలా తగిన జాగ్రత్తలు పాటించాలని, అందుకోసం ఇంటి పరిసరాల్లో, ఇండ్లలో ఎక్కువగా మొక్కలు నాటడం, కాలుష్య కారకాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ధూమపానానికి అలవాటు పడిన వారు వెంటనే మానేయాలని, దీని వల్ల వారికే కాకుండా వారి కుటుంబసభ్యులు, ఇతరులకు కూడా మేలు జరుగుతుందన్నారు. ప్రొటిన్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం, కలుషిత వాయువులకు దూరంగా ఉండడం, మాస్క్ ధరించడం వంటి జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డీన్ ప్రొఫెసర్ నాగేశ్వరరావు, అసోసియేట్ డీన్ సాయిబాబా, ప్రొఫెసర్ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

పలు రీజినల్ భాషల్లో ఫుడ్ సేఫ్టీ పోర్టల్..

హైదరాబాద్ సిటీబ్యూరో, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ): రీజినల్ భాషల్లో ఫుడ్ సేఫ్టీ పోర్టల్‌ను ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అందుబాటులోకి తీసుకొచ్చింది. నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆహర భద్రత అంశాలను వ్యాపారులకు, వినియోగదారులకు చేరువ చేయడంలో భాగంగా పోర్టల్‌ను లోకల్ భాషల్లో తెచ్చారు.

ఎన్నికల ప్రచారానికి సీపీఎం నేతలు

19న రాఘవులు, 25 నుంచి 28వరకు సీతారాం ఏచూరి, మాణిక్‌సర్కార్, బృందాకారత్ ప్రచారం

హైదరాబాద్, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ): అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థుల గెలుపు కోసం జాతీయ నాయకుల పర్యటనలు ఖరారు అయ్యాయి. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, త్రిపుర మాజీ సీఎం మాణిక్‌సర్కార్, పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్, సుభాషిణిఅలీ, విజయరాఘవన్,బీవీ రాఘవులు పర్యటనలు ఖరారయ్యాయి. సీతారాం ఏచూరి 25వ తేదీన పాలేరు, 26న మిర్యాలగూడ, 27న భువనగిరి నియోజకవర్గాల్లో వివిధ బహిరంగసభలు, రోడ్‌షోల్లో పాల్గొంటారు. మాణిక్ సర్కార్ 24న ఖమ్మం, ముదిగొండ, 25న వాజేడు, భద్రాచలం, 26న కూసుమంచి సభలు, రోడ్‌షోల్లో పాల్గొంటారు. బృందాకారత్ 25న వైరా నియోజకవర్గంలో రోడ్‌షో, బోనకల్ సభ, 26న ఇబ్రహీంపట్నం, 27న దుమ్ముగూడెం, చర్ల, 28న కోదాడ, హుజూర్‌నగర్ లలో రోడ్‌షోల్లో పాల్గొంటారు. సుభాషిణి అలీ 24న జనగామ, ముషీరాబాద్, విజయరాఘువన్ 20న వెంకటాపురం సభలో పాల్గొంటారు. బీవీ రాఘవులు ఈ నెల 19న పటాన్‌చెరు నియోజకవర్గం సభలో పాల్గొంటారు.

కర్ణాటకలో అన్నదాత ఆత్మఘోష

మొదటిపేజీ తరువాయి...

గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, రెండు, మూడు గంటలకు మించి సరఫరా చేయకపోవటంతో చేతికొచ్చిన పంటలు కండ్ల ముందే ఎండిపోయాయి. దీంతో గుండె పగిలిన రైతన్న దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్యలకు ఒడిగట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం మే నెలలో కొలువుదీరింది మొదలు సెప్టెంబర్ చివరి నాటికి 300 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడినట్టు అధికారిక లెక్కలే చెప్తున్నాయి. అంటే సగటున నెలకు 50 మంది రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. మే-సెప్టెంబర్ మధ్య ఆత్మహత్యల కంటే అక్టోబర్‌లో రైతుల ఆత్మహత్యల సంఖ్య ఎక్కువేనని ఆ రాష్ట్ర వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

కాంగ్రెస్ హామీలను నమ్మి నట్టేట మునిగింది

కర్ణాటకలో సహజసిద్ధంగా మెట్ట పంటలకు అనువైన నేలలు ఉన్నాయి. జొన్న, సజ్జ, కందులు, మక్కజొన్న, మిర్చి వంటి వాణిజ్య పంటలను అధికశాతం సాగు చేస్తారు. మొదట వీటిని వర్షాధారంగా సాగుచేసి పంట చివరలో ప్రాజెక్టులు, చెక్ డ్యామ్‌లు, గొట్టపు బావుల ద్వారా నీరు అందించటం అనవాయితీ. తాము అధికారంలోకి వస్తే వ్యవసాయానికి నిరంతర విద్యుత్తు సరఫరా చేస్తామని కాంగ్రెస్ పార్టీ నమ్మించింది. దీంతో రైతులు ఆ పార్టీకి పట్టం కట్టారు. అయితే ఆ హామీని తుంగలో తొక్కిందా సర్కారు. రైతులు రోడ్డెక్కి ఆందోళనలు చేశారు. మొదట 7 గంటలు అని, తర్వాత 5 గంటలు అని మాట మార్చింది. కానీ, లో వోల్టేజీ సమస్యతో 2-3 గంటలకు మించి సరఫరా చేయలేదు. వ్యవసాయశాఖ లెక్కల ప్రకారమే 65 లక్షల హెక్టార్లలో చేతికొచ్చిన పంటలు ఎండిపోయాయి. ఈ నష్టం విలువ రూ.33,700 కోట్లు అని అక్కడి ప్రభుత్వమే ప్రకటించింది. కండ్ల ముందు పంట చేతికి రాకుండా పోవటంతో రైతన్నలు ఆత్మహత్యలకు పాల్పడ్డారు.

చేతులెత్తేసిన సర్కార్

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక విద్యుత్తు ఉత్పాదన పడిపోవటం, వర్షాభావ కరువు పరిస్థితులతో రాష్ట్రంలో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నట్టు సీఎం సిద్ధరామయ్య కేంద్రానికి లేఖ రాశారు. బీజేపీని గద్దె దించి కాంగ్రెస్‌కు ప్రజలు పట్టం కట్టారన్న కక్షతో ప్రధాని మోదీ తమ రాష్ట్రంపై కక్ష కట్టారని ఆయన బాహాటంగానే కేంద్రంపై విరుచుకుపడ్డారు. అయితే ప్రధాన ప్రతిపక్షం బీజేపీ మాత్రం.. కేంద్రాన్ని నిందిస్తే సరిపోదు, రైతులను ఆదుకోవడానికి, పంటలను కాపాడుకోవడానికి ఎందుకు చర్యలు చేపట్టలేదని ఎదురుదాడికి దిగింది. ఆ రాష్ట్ర కాంగ్రెస్ సర్కారు విద్యుత్తును ప్రైవేట్ సంస్థల నుంచి పొరుగు రాష్ట్రాల నుంచి కొనకపోవటం కూడా రైతుల ఆత్మహత్యకు కారణమైంది. ఈ అంశాలన్నీ తెలంగాణలో ఎన్నికల వేళ చర్చనీయాంశంగా మారాయి. పైగా సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తమ పార్టీని తెలంగాణలో గెలిపిస్తే కర్ణాటక తరహాలో పథకాలు అమలు చేస్తామనటంతో అక్కడి వైఫల్యాలు తెరపైకి వచ్చి బ్యాక్ ఫైర్ అయింది.

కర్ణాటకలో రైతుల ఆత్మహత్యలు

(మే 2023- సెప్టెంబర్ 2023 వ్యవసాయశాఖ లెక్కలు)

జిల్లా	ఏప్రిల్	మే	జూన్	జూలై	ఆగస్టు	సెప్టెంబర్	మొత్తం
బాగల్‌కోట్	4	0	0	1	0	0	5
బళ్లారి	1	0	0	2	0	1	4
బెంగళూరు (గ్రామీణ)	0	0	0	0	0	0	0
బెంగళూరు (నగర)	0	1	0	0	0	0	1
బెల్గాం	4	6	11	8	6	7	42
బీదర్	3	2	2	0	0	0	7
చామరాజనగర్	0	0	0	0	0	0	0
చిక్కబళ్లాపూర్	0	0	0	1	0	0	1
చిక్కమంగళూరు	4	5	5	4	8	5	31
చిత్రదుర్గ	1	1	1	2	2	0	7
దక్షిణ కన్నడ	0	0	1	0	0	0	1
దావణగెరె	1	2	1	0	1	0	5
ధార్వాడ్	5	3	6	6	4	2	26
గదగ్	2	1	3	1	2	1	10
హసన్	0	2	1	3	5	5	16
హావేరి	9	9	6	9	10	11	54
కలబురగి	4	6	2	2	2	0	16
కొడగు	0	1	0	0	1	0	2
కోలార్	0	0	0	0	0	0	0
కొప్పల్	0	2	1	2	1	0	6
మాండ్య	3	3	2	4	1	0	13
మైసూర్	5	7	3	6	5	1	27
రాయిచూర్	0	0	1	0	3	0	4
రామనగర	0	0	2	0	0	0	2
శివమొగ్గ	5	5	6	4	4	1	25
తమకూరు	0	0	2	2	1	0	5
ఉడిపి	0	0	0	0	0	0	0
ఉత్తర కన్నడ	2	1	1	0	0	0	4
విజయపుర	4	2	7	1	1	1	16
విజయనగర	1	4	1	1	3	0	10
యాద్గిర్	1	5	8	2	1	0	17
మొత్తం	59	68	73	61	61	35	357

FORM NO. 14
[See Regulation 33(2)]
By Regd. A/D, Dasti failing which by Publication
OFFICE OF THE RECOVERY OFFICER-I/II
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)
1st Floor, Triveni Complex, Abids, Hyderabad 500 001
DEMAND NOTICE
NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.
RC/750/2018 06-11-2023
HDFC Bank Ltd
Versus
Sri Balaji Pesticides and seeds and others
To
(CD 1) Sri Balaji Pesticides and Seeds, H. No. 8-3-32/B, Kadla Rampur, Karimnagar, Telangana State.
(CD 2) KV Ramana Reddy, H. No. 8-1-21/18, Flat No. 402, Pavan Residency, Bagath Nagar Karimnagar, Telangana.
(CD 3) Kasarla Rajitha, H. No. 8-1-21/18, Flat No. 402, Pavan Residency, Bagath Nagar Karimnagar, Telangana.
This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2) in OA/3676/2017 an amount of Rs. 1,20,62,755.89/- (Rupees One Crore Twenty Lakhs Sixty Two Thousand Seven Hundred and Fifty Five and Paise Eighty Nine Only) along with pendentelite and future interest @ 11.75% w.e.f. 01-03-2017 till realization and costs of Rs. 0 (Only) has become due against you (Jointly and severally/Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on 01/12/2023 at 10.30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay:
(a) Such interest as is payable for the period commencing immediately after this notice of the certificate/execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date: 06-11-2023.
Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)

Dt: 15.11.2023

SUPER HIT... నేడే చూడండి

సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మల్లికార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.15,6.15
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.30,9.30
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15AM
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 3.15PM
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 1.30,4.35,7.40,11.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,4.00,7.20,10.40
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00,1.20,7.20,11.10
PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 12.40,4.00,7.20,10.40
PVR గలేరియా - 10.05,1.10,4.30,7.50,11.10
PVR ఎర్రమంజిల్ 10.00,1.00,4.00,7.20,10.40
PVR మూసారంబాగ్ 10.00,1.20,7.20,10.40
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 10.05,1.05,7.45,11.05
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 1.30,7.30,10.50
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 9.50,1.10,7.20,10.40
PVR ఎస్2 - మల్లాపూర్ 10.20,12.35,7.20,11.00
మంజీర మాల్ - కూకట్‌పల్లి 10.00,1.00
తాట్కూరి - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 11.15,2.30,6.00,9.00
ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.30,2.30,6.00,9.00
పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ 11.15,2.15,6.00,9.00
వైజయంతి 70 ఎ/సి - నాచారం 2.00,9.00
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.00,2.15
సాయిరంగ - మియాపూర్ 2.00,9.00PM
రామకృష్ణ 70 - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15
ఎఎఎ - అమీర్‌పేట్ 10.40PM
CCPL - మల్కాజ్‌గిరి తమిళ్: 10.35 PM
డి.ఎస్.ఎల్. - ఉప్పల్ 1.05PM
మంత్రామాల్ - అత్తాపూర్ 3.35,11.00PM
సుధ ఎ/సి - శాలిబండ 10.00AM
ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.10,11.00PM
జి.ఎస్.ఎమ్ - మల్కాజిగూడ 10.00,1.15,7.45,11.00
ఎం.పి.మాల్ - కాచిగూడ 1.05,7.45PM
సత్యనెక్లెస్ మాల్స్ - కవాడిగూడ 1.25,7.15,10.25
అశోక - వై.జంక్షన్ 12.55,7.25,10.30
మిరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 9.50,1.00,4.15,7.30,10.45
మిరజ్ - ఐడిపిఎల్ 10.00,1.15,4.30,7.45,11.00
మిరజ్ - చందానగర్ 10.00,1.15,4.30,7.45,11.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 9.50,1.00,4.15,7.30,10.45
లక్ష్మీనరసింహ - మియాపూర్ 9.50,1.00,4.15,7.30,10.45
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00PM
జ్యోతి - ఆర్.సి.పురం 11.00,6.00PM
VLS శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.30,6.00,9.15
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.15,2.30,6.15,9.45
సుష్మ - వనస్థలిపురం 11.00,2.15,6.00
రాజ్యలక్ష్మి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
ఎఎంబి - గచ్చిబౌలి 10.45,10.35PM
ఎఎంఆర్ - మౌలాలి 10.15,4.30,11.00
అమీర్‌పేట్ 11.00,2.00,10.45
ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్ 7.25PM
సినీ స్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 1.55,4.45,7.35
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.30.10.25PM
కూకట్‌పల్లి 10.30,1.30,4.45,7.15
రాధిక ఎ/సి - కాప్రా 1.40,7.30 PM
సినీప్లానెట్ - కొంపల్లి 4.25,7.30PM
విజయలక్ష్మి ఎ/సి - ఎల్‌బినగర్ 4.20PM
టివోలి - సికింద్రాబాద్ 1.30,7.40PM
శివగంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 6.00PM
షా ఎ/సి - చింతల్ 2.45,9.45PM
ప్లాటినమ్ - గచ్చిబౌలి 12.20,5.45,11.15
జెపి - చందానగర్ 1.20,7.10,10.15PM
శ్రీకృష్ణ - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ముకుంద్ 70 ఎ/సి- మేడ్చల్ 2.15,9.00PM
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00
గణేష్ - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
వెంకటేశ్వర - గుమ్మడిదల 11.30,2.30,6.00,9.00
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
GLOBAL CINEMAS LLP